# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 17 జూన్ 2024


### బక్రీద్ పండగను

## సుఖ సంతోషాలతో జరుపుకోవాలి

– శుభాకాంక్షలు తెలిపిన రవాణా, యువజన, క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**రాయచోటి, జూన్ 16, ప్రభాతవార్త:**
ముస్లిం మైనార్టీలు అందరూ పవిత్ర బక్రీద్ పండగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని రవాణా, యువజన, క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ పండగ నిలుస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో ఎల్లప్పుడు మత సామరస్యం వెల్లివిరియాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి మండిపల్లి ఎమ్మెల్యేతో భేటి



**కలికిరి, జూన్ 16, ప్రభాతవార్త:**
అన్నమయ్య జిల్లా కలికిరి తెదేపా కూటమి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది తొలి సారి రవాణా, యువజన క్రీడల ఏపీ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి భేటీ అయ్యారు. కిశోర్‌కుమార్‌రెడ్డి స్వగ్రామం నగిరిపల్లెలో ఆయనతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగి నూతనంగా మంత్రి పదవి చేపట్టిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి కిశోర్‌కుమార్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మొదటి సారి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పదవి చేపట్టడం హర్షణీయమన్నారు. అలాగే రాఊష నియోజకవర్గ ప్రజల సమస్యలకు పరిష్కారం చేస్తూ అందరికీ అందుబాటులో ఉండాలని కోరారు.

### ఐదు హామీలపై సంతకాలు చేసిన

# చరిత్రకారుడు చంద్రబాబు

- రవాణా, క్రీడాశాఖలలో పెను మార్పులు తీసుకొస్తాం
- త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం
- రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి




**రాయచోటి, జూన్ 16, ప్రభాతవార్త:**
తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రజానీకానికి తొలి సారిగా ఎమ్మెల్యేగా గెలిచిన తన మీద నమ్మకంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. కూటమితో మన రాష్ట్ర ప్రభఉత్వం ఏర్పాటైందని మంత్రి వర్గంలో జనసేన, బీజేపీ పాలుపంచుకోవడం శుభ పరిణామమన్నారు. గత 5 సంవత్సరాలుగా వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ఆ పార్టీకి అతి ఘోర పరాజయాన్ని మూట కట్టి ఇచ్చారని ఇదే స్థాయిలో కూటమికి అత్యంత భారీ విజయాన్ని అందించారన్నారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో నీతివంతమైన పాలనకు శ్రీకారం పలికిందన్నారు. అప్పట్లో జగన్ మాటలు నమ్మి వైసీపీకి ప్రజలు అధికారం ఇస్తే కుక్కలు చించిన విస్తరిలా రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు మేనిఫెస్టో ప్రతి పార్టీ ప్రకటిస్తుందని కొందరు మాత్రమే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి చరిత్రలో నిలుస్తారని ఆ కోవకు చెందిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన మరుక్షణమే ఇచ్చిన మాట ప్రకారం ఐదు హామీలపై తొలి సంతకాలు చేసి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. మెగా డీఎస్సీ మీద తొలి సంతకం చేసి 16వేలకు పైగా ఉద్యోగాలకు శ్రీకారం చుట్టారన్నారు. మన రాష్ట్రంలో మేధోశక్తి కలిగిన యువత ఉద్యోగ అవకాశాలు లేక వలస వెళ్లాల్సిన పరిస్థితి జగన్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో తీసుకువచ్చిందన్నారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ 2వ సంతకం చేశారని చంద్రబాబును కొనియాడారు. అధికారంలోకి రాగానే పింఛను రూ.4వేలు పెంచుతూ 3వ సంతకం చేసి అవ్వా తాలకు అండగా ఉంటానని నిరూపించుకున్నారన్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ మీద 4వ సంతకం చేసి యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రణాళిక చేపట్టారన్నారు. ఈ ఐదేళ్ల నైపుణ్య అభివృద్ధిలో మన దేశం ఏ స్థాయికి వెళ్తుందో ప్రజలకు మున్ముందు తెలుస్తుందని వివరించారు. పేదవారికి అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌లను మూయించి జగన్ పేద ప్రజల ఉసురు పోసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఆకలి కేకలు చూడకూడదనే సంకల్పంతో మళ్లీ అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరిస్తూ 5వ సంతకం చేశారని మంత్రి తెలిపారు.

### పెను మార్పులు తీసుకువస్తాం

రవాణా శాఖలో పెను మార్పులు తీసుకొచ్చి రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రతి తల్లిదండ్రుల కంట్లో కన్నీరు రాకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. రూ.4700 కోట్ల లాభం గడించిన 4వ అతి పెద్ద శాఖలో రవాణా శాఖ ఒకటన్నారు. మహిళల ఉచిత ప్రయాణం విషయంలో పక్క రాష్ట్రాలలో కొన్ని సమస్యలు తలెత్తాయని వాటిని దృష్టిలో ఉంచుకొని ప్రక్షాళన చేసి త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. క్రీడా శాఖలో గత ప్రభుత్వం కోట్లు అవినీతి జరిగిందని త్వరలో అన్నీ బయటకు తీస్తామని తెలిపారు. గ్రామీణ, ఎపేద వర్గాలకు చెందిన క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు వారికి క్రీడా రంగంలో ముందుకు వెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ అక్రమాలను బయటికి తీస్తామని మంత్రి రాముడు అన్నారు. ఆరు నెలల్లో పెద్దిరెడ్డి చిట్టా తీసి అన్నీ బయట పెడతామని తెలిపారు. వారి అరాచక పాలనను ప్రజలే స్వచ్ఛందంగా ఎదుర్కొనే రోజులు దగ్గరపడ్డాయన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. అభివృద్ధి పేరుతో నామమాత్ర చర్యలు చేపట్టి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారన్నారు. రెవెన్యూ వ్యవస్థలో అధికంగా అక్రమాలు జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన భూమిని రెగ్యులైజేషన్ చేసుకోవడానికి కార్యాలయానికి వెళ్తే 30-40 వేలు డిమాండ్ చేశారన్నారు. సర్వేయరు వద్ద నుంచి ఆర్ఐ, తహసీల్దారు, ఆర్డీవో ఇలా ఒక్కో మెట్టుకు ఒక్కో ధర కల్పించి పేద ప్రజల ఉసురు పోసుకున్నారన్నారు. అసైన్‌మెంట్ కమిటీ విషయంలో నూతన ప్రణాళికలను రూపొందించే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తన గెలుపు విషయంలో మైనార్టీల పాత్ర కూడా ఉందన్నారు. హిందూ ముస్లింలు ఐకమత్యంగా ఉండాలన్నదే తన అబిమతమన్నారు.

## క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే చైతన్యరెడ్డి



**కమలాపురం, జూన్ 16, ప్రభాతవార్త:**
కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి ఆదివారం జిల్లా స్థాయి మహిళలు, పురుషులు కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈనెల 19న ఆయన పుట్టిన రోజు సందర్భంగా ముందస్తుగా ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. అలాగే భారీ కేక్‌ను తెదేపా నాయకులు కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**రాయచోటి, జూన్ 16, ప్రభాతవార్త:**



బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీకని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండగ ఇచ్చే సందేశమన్నారు. సోమవారం బక్రీద్ నేపథ్యంలో రాష్ట్ర మైనార్టీ సోదర సోదరీమణులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. పండగ రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండగ త్యాగనిరతికి ప్రతీకని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదర భావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువు అయినా త్యాగం చేయాలని ఖుర్బాని సంప్రదాయం ప్రతి ఏటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## టీడీపీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

**కడప వైద్యవిభాగం, జూన్ 16, ప్రభాతవార్త:**
కడప నగరంలోని అప్సరా సర్కిల్ వద్ద ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్‌లో అందూరి రాంప్రసాద్‌రెడ్డి, అందూరి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 1వ డివిజన్ నుంచి 13వ డివిజన్ వరకు కడప టీడీపీ ఎమ్మెల్యే కార్యాలయాన్ని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఖరీఫ్‌కు అప్పులే పెట్టుబడులు...!

- రుణాలకు రైతులు ఎదురుచూపులు
- సబ్సిడీ విత్తనాలు అందరికి అందేనా



**మదనపల్లె, జూన్ 16 ప్రభాతవార్త :**
ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అప్పులే పెట్టుబడులుగా ఉంటున్నాయి. వరుస కరువులతో అల్లాడుతున్న రైతాంగం ఖరీఫ్‌లో వేరుశెనగను సాగు చేసేందుకు అప్పులు చేసి పంట సాగుకు పెట్టుబడులుగా పెడుతున్నారు. ప్రభుత్వం మంజూరు చేసే సబ్సిడీ రుణాల కోసం రైతులు వెయ్యికళ్లతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ వేరుశెనగ విత్తనాలు అందరికి అందేనా. జిల్లాకు రుతుపవనాలు రానున్నట్లు వాతావరణశాఖ నిపుణులు వెల్లడించడం జరిగింది. వ్యవసాయ అధికారులు కూడా సకాలంలో విత్తనాలు పంపిణీ చేసి రైతులకు సకాలంలో అందించేందుకు సన్నద్ధం అవుతున్నారు. అయితే రైతుల చేత పెట్టుబడులు లేకపోవడంతో అప్పుల కోసం పలువురిని ఆశ్రయిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రతిఏటా వేరుశెనగ పంట ఎండిపోతుండడంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో వేరుశెనగను సాగు చేసేందుకు ఎక్కువశాతం మంది రైతులు శ్రద్ధ చూపడం లేదు. ఆరుతడి పంటలపైనే రైతులు మొగ్గు చూపుతున్నారు. అయినా అరకొరకగా వేరుశెనగ సాగు చేసేందుకు పడమటి రైతులు సన్నద్ధమయ్యారు. ఇటీవల కురిసిన వర్షాలకు భూములు తేమ కావడంతో ట్రాక్టర్, కాడెద్దులతో దుక్కులు చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పడమట ప్రాంత రైతులు వర్షాలపై ఆధారపడి ప్రధానంగా వేరుశెనగ, రాగి, అనప, కంది, అలసంద, ఉలవ, జొన్న వంటి పంటలను సాగు చేస్తారు. ఈ పంటల సాగుకు భూములను మూడు సార్లు దుక్కులు చేస్తారు. జూన్ మొదటి వారంనుంచి జూలై మూడవ వారం వరకు అప్పుడు పడే వర్షాలకు విత్తనాలు వేసుకొంటారు. బాగా వర్షాలు పడితే రైతులకు పెట్టుబడి పోనూ లాభాలు వస్తాయి. ఒకవేళ వర్షాలు ఏ దశలోనైనా వెనకడుగు వేస్తే పంట ఎండిపోయి దిగుబడి రాని పరిస్థితి నెలకొంటుంది. జూన్ 10నుండి జులై 20మద్య కాలంలో విత్తనం వేస్తే మంచి దిగుబడి వస్తుంది. తరువాత మూడు నెలలు పూర్తి కాగానే అక్టోబర్, నవంబర్ మాసాల్లో కోత కోస్తారు. మొత్తం 90శాతం మంది రైతులు వేరుశెనగ పంటను వేస్తారు. కాడెద్దులు కనుమరుగు కావడంతో ఎక్కువగా ట్రాక్టర్లతోనే దుక్కులు దున్నుతున్నారు. గంటకు రూ.500నుండి 600 వరకు డబ్బులిచ్చి రైతులు దున్నించుకొంటున్నారు. అక్కడక్కడ మాత్రమే కొందరు కాడెద్దులతో దుక్కులు చేస్తారు. 10శాతం మంది రైతులు మాత్రమే కాడెద్దులపై ఆధారపడుతున్నారు. గ్రామాల్లో కాడెద్దుల కంటే ట్రాక్టర్లే ఎక్కువ ఉన్నాయి. తంబళ్ళపల్లె, ములకలచెరువు, పిటిఎం, బి.కొత్తకోట, వాల్మీకిపురం, మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో ఇటీవల అరకొర పడ్డ వర్షాలకు భూములను దుక్కులు చేస్తున్నారు. ఖరీఫ్‌లోనైనా పుష్కలంగా వర్షాలు పడితే పంటలు బాగా పండుతాయన్న ఆశతో ఉంటున్నారు. గత ఏడాది తక్కువ వర్షాలు వల్ల సగం పంట మాత్రమే రైతుల చేతికి దక్కింది.

### సతీష్‌రెడ్డి పాఠశాలలో

## బోధన చేసేందుకు అనుమతి లేదు

### -ఎంఇఓ జాఫర్ సాదిక్



**వేంపల్లె, జూన్ 16, ప్రభాతవార్త**
వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సతీష్‌రెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 2024-25 ఏడాదికి సంబంధించి విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు అనుమతి ఇంకా రాలేదని ఎంఇఓ జాఫర్‌సాదిక్ తెలిపారు. ఆదివారం వేంపల్లెలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి జాఫర్ సాదిక్ విలేకరులతో మాట్లాడుతూ సతీష్‌రెడ్డి పాఠాలకు ప్రారంభంకు మాత్రమే అనుమతి ఇచ్చామని బోధన చేసేందుకు మాత్రం లేదన్నారు. పాఠశాల గుర్తింపునకు సంబంధించిన పత్రాలు ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. జూన్ 30వ తేది లోపు రికగ్నేషన్, యుడిఐఎస్ఇ నెంబరుకు గల అర్హత పత్రాలను సమర్పించాలని లేకపోతే గుర్తింపు ఇచ్చేందుకు వీలు పడదని చెప్పారు. విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకూడదని చెప్పారు. రికగ్నేషన్ లేని పాఠశాలలో చేరిన తర్వాత విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తితే తల్లిదండ్రులే బాధ్యత వహించాలని చెప్పారు. రికగ్నేషన్ లేని పాఠశాలలో చేరిన తర్వాత విద్యార్థులకు ఇబ్బందులు కలిగితే విద్యాశాఖాధికారులు బాధ్యత వహించరని చెప్పారు. కాబట్టి విద్యార్థులు తల్లిదండ్రులు ఆలోచించాలని సూచించారు.

సతీష్‌రెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాష్ట్రస్థాయి విద్యబోధన మాత్రమే నిర్వహించాలని చెప్పారు. రికగ్నేషన్ వచ్చిన తర్వాత సతీష్‌రెడ్డి పాఠశాల యాజమాన్యంకు కోరినట్లు చెప్పారు. పత్రాలను ఇవనఆవలని ఇప్పటికే పాఠశాల జాయమాన్యంను కోరినట్లు చెప్పారు. మండలంలో ఉన్న ప్రతి పాఠశాలకు రికగ్నేషన్ అనేది తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. రికగ్నేషన్ వచ్చిన తర్వాతే విద్యార్థులను పాఠశాలకు పంపడం మంచిదని చెప్పారు. వేంపల్లెలోని రాఘవేంద్ర పాఠశాలకు కూడా రికగ్నేషన్ రెన్యువల్ చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. రికగ్నేషన్ చేసుకోకుండా పాఠశాలలు నడిపితే అలాంటి పాఠశాలలను సీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. థర్డ్ ఫ్లోర్ ఉన్న పాఠశాలలకు ఫైర్ అనుమతి ఉన్నాయని చెప్పారు. జూన్ 20 వ తేది నుండి స్పెషల్ డ్రైవ్ చేసి పాఠశాలలను తనిఖీ చేయడంతో పాటు అర్హత పత్రాలను పరిశీలించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు థర్డ్‌ఫ్లోర్ ఉంటే ఫైర్ అనుమతి ఉండాల్సిందే అన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలికల, బాలుర పాఠశాలల హెచ్ఎంలకు నోటీసు ఇచ్చి ఫైర్ అనుమతికి దరఖాస్తు చేసుకోవాలని కోరతామన్నారు. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలలో చేర్పించే విషయంలో ప్రభుత్వ అనుమతిపై తెలుసుకోవాలని కోరారు.

# రాష్ట్ర రవాణా క్రీడాశాఖ మంత్రికి జననీరాజనం





**చిన్నమండెం, జూన్ 16, ప్రభాత వార్త :**
చిన్నమండెం మండలం పడమటికోన గ్రామం బోడిరెడ్డిగారిపల్లెకు చెందిన మండిపల్లి రాంప్రసాద్‌రరెడ్డికి టిడిపి రాయచోటి అసెంబ్లీ టికెట్ రావడం, ఎన్నికలలో గెలవడం, వెంటనే ఆయన ప్రతిభను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయనకు క్యాబినెట్‌లో రాష్ట్ర రవాణాశాఖ, క్రీడల శాఖను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం చేసి మొట్ట మొదటగా శనివారం రాత్రి 10 గంటల సమయంలో చిన్నమండెం మండలానికి రావడంతో అంతవరకు రోడ్లపై వేచి ఉన్న వేలాది అభిమానులు, ప్రజలు ఆయనకు గ్రామ గ్రామాన నీరాజనం పలికారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణ సంచాలు కాలుస్తూ పూలు చల్లుతూ పూలహారాలు, బొకేలతో రాముడన్న జై అంటూ నినాదాలు చేస్తే స్వాగతం పలికారు. ఆయన ప్రతిఒక్కరినీ పేరు పేరునా అప్యాయంగా పలకరించారు. మండలానికి దశాబ్దాల తర్వాత ఎమ్మెల్యే, మంత్రి పదవులు రావడంతో ఈ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం 6 గంటలకే మంత్రి ఇంటిలో కలవడానికి వచ్చిన వారితో సందడి నెలకొంది. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగస్తులు, ప్రజలు, శ్రేయోభిలాషులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# సినిమా థియేటర్లకు మదనపల్లె ప్రసిద్ధి

**మదనపల్లె, జూన్ 16 ప్రభాతవార్త :**

వింటే భారతం వినాలి...తింటే గారెలే తినాలి అన్న సామెత విం టుంటాం...సినిమాలు చూడాలంటే మదనపల్లె థియోటర్లలోనే చూ డాలని ప్రేక్షకులు భావించడం జరుగుతుంది. మన రాష్ట్రంతో పాటు పొరుగునున్న కర్నాటక ప్రాంత ప్రేక్షకులు విడుదలైన కొత్త చిత్రాలను తిలకించాలంటే తప్పనిసరిగా మదనపల్లెకు వస్తారు. ఒకప్పుడు మ దనపల్లెలో 17 థియోటర్లు ఉండగా ప్రస్తుతం 6 థియోటర్లు ఉన్నా యి. 1950నుండి ఇక్కడ థియోటర్లు ఉండడం గమనార్హం. ప్రతి ఇం టిలోనూ టివి, కంప్యూటర్లు, సెల్‌ఫోన్‌లు రావడం వల్ల వెండితెరకు కష్టకాలం వచ్చింది. దీని వల్ల ఎన్నో ఏళ్ళ చరిత్ర ఉన్న పంచరత్న, అవంతి, మధుసూదన్, శేషమహల్, ఉషా, మల్లికార్జున, జ్యోతి, భ వాని, ఎంఎస్ఆర్ థియోటర్లు మూత పడ్డాయి. ప్రస్తుతం రవి, సు నీల్, సాయిచిత్ర, ఏఎస్ఆర్, శ్రీక్రిష్ణ, సిద్దార్థ, మిని సిద్దార్థ థియోట ర్లు నడుస్తున్నాయి. పట్టణం, మండల కేంద్రాల్లో ఉన్న థియోటర్లు మూసివేసి వాటి స్థానంలో కళ్యాణ మండపాలు, రైస్‌మిల్లులు, పం క్షన్‌హాలులు, అపార్టుమెంటులు దర్శన మిస్తున్నాయి. అగ్రహీరోలా చిత్రాలకు ఇక్కడ మంచి ప్రాధాన్యత ఉంది. అగ్రహీరోల సినిమాలు విడుదలైన ముందురోజే థియోటర్ల ముందు కోలాహాలం నెలకొం టోంది. అభిమానులు భారీగా పెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేస్తారు. ప్యాన్సీ షోకు ఎగబడి టికెట్లు కొని సినిమాలు చూస్తారు. ఇది ఇప్పటి రోజుల్లోనే కాకుండా 50ఏళ్ళ ముందునుండే మదనపల్లె థియోటర్లకు మంచి గుర్తింపు ఉంది. నందమూరి తారకరామారావు, అక్కినేని నాగేశ్వర్‌రావు, క్రిష్ణంరాజు, శోభన్‌బాబు, క్రిష్ణ, చిరంజీవి, బాలక్రిష్ణ, నాగార్జున, వెంకటేష్, పవన్‌కళ్యాణ్, మహేష్, జూనియర్ ఎన్‌టిఆర్ రామచరణ్‌తేజ్, ప్రభాష్, రవితేజ వంటి అగ్రహీరోల కొత్త సినిమాలు విడుదల అయితే పట్టణమంతా అభిమానుల సందడి ఉంటుంది. ఎన్ టిఆర్ నుంచి ప్రస్తుత జూనియర్ ఎన్‌టిఆర్, క్రిష్ణ, మహేష్, చిరం జీవి, రామచరణ్‌తేజ్, క్రిష్ణంరాజు ఇప్పటి ప్రబాష్ వరకు అభిమా నులు ఆనందం పడాలంటే ఇక్కడ థియోటర్లలో చూస్తేనే పొందుతా మని బహిరంగంగా చెపుతారు. థియోటర్లలో శుభ్రత, చిత్ర ప్రదర్శన, ఏసి, సీట్లు కుషింగ్, వరుస నెంబర్లు, అల్లరి చేయకపోవడం వంటి కారణాల వల్ల గుర్తింపు వచ్చింది. ఒకప్పుడు మదనపల్లెలో వందరో జుల సినిమాలు ఎక్కువుగా ఆడేవి. దానవీరశూరకర్ణ, లవకుశ, జగదే కవీరునకథ, ప్రేమనగర్, ప్రేమాభిషేకం, భక్తకన్నప్ప, బొబ్బిలిబ్రహ్మ న్న, సింహాసనం, అల్లూరి సీతారామరాజు, ఖైదీ, యముడికిమొగు డు, పసివాడిప్రాణం, ముద్దలమామయ్య, సమరసింహారెడ్డి, ఒక్కడు, పోకిరి, ఖుషి, గబ్బర్‌సింగ్, ఆది, సింహాద్రి, విక్రమార్కుడు, ఇడి యట్, వర్షం వంటి పాత కొత్త చిత్రాలు వందరోజులకు పైగా ఆడా యి. 50ఏళ్ల నుంచి మదనపల్లె ప్రాంత ప్రజలతో పాటు బయట ప్రాంతాల వారికి ఇక్కడ థీయోటర్లు అనందపరిచాయి. సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న నేటి తరుణంలోనూ ఇక్కడి థియోటర్లు పుల్ కలె క్షన్లతో ముందుకు నడుస్తున్నాయి. నాలుగు షోలను ప్రదర్శిస్తున్నా



రు. రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన థియోటర్లు మదనపల్లెలో ఉ న్నాయని ప్రచారంలో ఉంది. కొత్త చిత్రాలను ఇక్కడ చూసి బయట చూడాలంటే థ్రిల్ ఉండదని అభిమానులు చెబుతుంటారు. బెంగుళూ రు, కోలార్, చింతామణి, శ్రీనివాసపురంతో పాటు రాయలసీమలోనే అనేక ప్రాంతాల నుంచి ఇక్కడికి విడుదలైన కొత్త చిత్రాలు చూసేం దుకు వస్తారు. ఎప్పుడు కాని ఆటంకం లేకుండా చిత్రాన్ని ప్రదర్శిం చడం ఇక్కడ ప్రత్యేకత చెప్పుకోవచ్చు.

# పిల్లలు మెచ్చే చికెన్ స్నాక్స్ !

## చైనీస్ చికెన్ నూడుల్స్..



**కావలిసినవి :** బోన్‌లెస్ చికెన్: ముప్పావు కిలో, కార్న్‌ఫ్లక్లర్: ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, ఉప్పు: ముపానపవుటీస్పూను, నూనె: 4 టేబుల్ స్పూన్లు, నూడుల్స్ పావుకిలో, వెల్లుల్లితురుము: టేబుల్ స్పూను, ఎండుమిర్చి: మూడు, కాలీఫ్లవర్ రెమ్మలు, కప్పు: క్యాప్సికమ్ ముక్కలు, అరకప్పు, జీడిపప్పు: అరకప్పు, సాస్‌కోసం: వినెగర్ : 2 టేబుల్‌స్పూన్లు, సోయాసాస్: టేబుల్‌స్పూను, చిల్లీసాస్: 3 టేబుల్‌స్పూన్లు, ఉప్పు: తగినంత.

**తయారు చేసే విధానం :** ○. జీడిపప్పుని వేయించి ఉంచాలి. తరవాత నీళ్ల వంపేసి చల్లని నీళ్లతో కడిగి పక్కన ఉంచాలి.

○. చికెన్ ముక్కల్ని కాసేపు ఆరనిచ్చాక వాటిమీద ఉప్పు,కార్న్‌ఫ్లోర్ చల్లాలి. బాణలిలో నూనె పోసి కాగాక కొంచెంకొంచెంగా చికెన్ ముక్కలు వేసి వేయించి తీయాలి. తరవాత మిగిలిన నూనె వంపేసి మూడు టేబుల్ స్పూన్లు మాత్రం ఉంచాలి. ఇప్పుడు అందులో వెల్లుల్లి తురుము, ఎండుమిర్చి వేసి వేగాక కాలీఫ్లవర్ రెమ్మలు, క్యాప్సికమ్ ముక్కలు వేసి వేయించాలి. తరవాత చికెన్ ముక్కలు వేసి, మూడు నాలుగు నిమిషాలు వేయించాక సాస్‌కోసం తీసుకున్నవన్నీ వేసి కలపాలి. ఇప్పుడు ఉడికించిన నూడుల్స్ వేసి బాగా కలపాలి. చివరగా వేయించిన జీడిపప్పు వేసి, ఇష్టమైతే కాస్త ఉల్లికాడల తురుము, నువ్వులు చల్లి దించాలి.

## పెప్పర్ చికెన్..

**కావలసినవి :** చికెన్ : అరకిలో, అల్లంవెల్లుల్లి: 3 టేబుల్‌స్పూన్లు, పసుపు: టీస్పూను, ఉప్పు: సరిపడా, ఉల్లిపాయ ముక్కలు: కప్పు, మిరియాల పొడి, ఒకటిన్నర టీస్పూన్లు, కారం- 4. టీస్పూన్లు, గరంమసాలా: టీస్పూను, కరివేపాకు: కట్ట, జీలకర్ర: అరటీస్పూను, యాలకులు: మూడు, దాల్చినచెక్క: అంగుళం ముక్క, లవంగాలు: నాలుగు, నూనె: 3 టేబుల్‌స్పూన్లు.



**తయారు చేసే విధానం :** చికెన్ ముక్కలకి కాస్త ఉప్పు, టేబుల్‌స్పూను అల్లంవెల్లుల్లి, పసుపు పట్టించి పక్కన ఉంచాలి. 2. నాన్‌స్టిక్ పాన్‌లో జీలకర్ర, దాల్చినచెక్క, లవంగాలు, యాలకులు వేసి వేయించాలి. తరవాత మిగిలిన అల్లంవెల్లుల్లి వేసి వేగాక ఉల్లిముక్కలు, ఉప్పు వేసి వేయించాలి. కారం, గరంమసాలా, కచ్చాపచ్చాగా దంచిన మిరియాలపొడి వేసి నూనె బయటకు వచ్చేవరకూ వేయించాలి. ఇప్పుడు చికెన్ ముక్కలు కూడా మరో నాలుగు నిమిషాలు వేయించి, మూతపెట్టి ముక్క పూర్తిగా ఉడికేవరకూ ఉంచి దించాలి.

## చికెన్ పాప్‌కార్న్...

**కావలసినవి :** చికెన్‌ముక్కలు: పావుకిలో, కార్న్‌ఫ్లోర్: 2 టేబుల్‌స్పూన్లు, గుడ్డు: ఒకటి, బ్రెడ్ పొడి: కప్పు, ఉప్పు: తగినంత, అల్లంవెల్లుల్లి: టేబుల్‌స్పూను, మిరియాలపొడి: పావుటీస్పూను, కారం: 2 టీస్పూన్లు, గరంమసాలా: టీస్పూను, నూనె : వేయించడానికి సరిపడా.

**తయారుచేసే విధానం :** ..○ ఓ గిన్నెలో కారం, మిరియాలపొడి, అల్లంవెల్లుల్లి, మసాలా పొడి, ఉప్పు వేసి కలపాలి. ○ చికెన్‌ని చిన్న చిన్న ముక్కలుగా కోయాలి. వీటిమీద కారం మిశ్రమం చల్లి ముక్కలకి పట్టేలా బాగా కలపాలి. తరవాత కార్న్‌ఫ్లోర్ కూడా వేసి కలపాలి. ఇప్పుడూ విడిగా ఓ గిన్నెలో గుడ్డు తెల్లసొన, మరో గిన్నెలో బ్రెడ్ పొడి వేయాలి. ఒక్కోముక్కనీ తెల్లసొనలో ముంచి బ్రెడ్‌పొడిలో దొర్లించి తీయాలి. ఇలాగే అన్నీ చేయాలి. ముక్కలు బాగాకరకరలాడాలంటే మరోసారి గుడ్డుసొనలో ముంచి బ్రెడ్ పొడి అద్దాలి. వీటిని ఓ పావుగంటసేపు పక్కన ఉంచాలి. ○ బాణలిలో నూనె వేసికాగాక కొంచెం కొంచెంగా చికెన్ ముక్కలు వేసి వేయించి తీయాలి.

## చికెన్ 65..



**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్: పావుకిలో, అల్లం తురుము : టీస్పూను, వెల్లుల్లితురుము : టీస్పూను, నిమ్మరసం : టేబుల్‌స్పూను, పెరుగు: టేబుల్‌స్పూను, గుడ్డు: ఒకటి, కరివేపాకు: 4, రెబ్బలు, పసుపు : చిటికెడు, మిరియాలపొడి: అరటీస్పూను, ఉప్పు: తగినంత, బియ్యప్పిండి : 2, టేబుల్‌స్పూన్లు, జీలకర్ర: టీస్పూను, వెల్లుల్లి: టీస్పూను, పచ్చిమిర్చి : రెండు, కారం : టీస్పూను, పెరుగు: 2, టేబుల్‌స్పూన్లు: నూనె : వేయించడానికి సరిపడా.

**తయారు చేసే విధానం :** ○. గిన్నెలో అల్లం వెల్లుల్లి తురుము, నిమ్మరసం, పెరుగు, గుడ్డసొన పసుపు, మిరియాలపొడి, ఉప్పు: బియ్యపినపండి అనీనన వేసి కలపాలి.ఈ మిశ్రమాన్ని చికెన్ ముక్కలకు పట్టించి కనీసం ఓ గంట సేపు నాననివ్వాలి. ○. బాణలిలో నూనె వేసి కాగాక, చికెన్ ముక్కల్ని వేయించి తీయాలి.తరవాత అందులోని నూనెని వంపేసి ఓ రెండు టేబుల్‌స్పూన్లు మాత్రం ఉంచి, జీలకర్ర, వెల్లుల్లి తురుము, సన్నగా తరిగిన పచ్చిమర్చి కరివేపాకు వేసి వేయించాలి. ఇప్పుడు కారం, పెరుగు కూడా వేసి కలిపి ఓ నిమిషం తరవాత వేయించిన చికెన్ ముక్కల్ని వేసి మీడియం వంట మీద ఓ రెండు నిమిషాలు ఉంచి తీయాలి.



# అందాన్ని లాక్‌చేద్దాం..

**స్కిన్‌కేర్.. ప్రస్తుతం చాలామంది అమ్మాయిల రొటీన్‌లో ఇది భాగం. ఈ క్రమంలో అనేక రకాల క్రీములు వాడుతుంటాం కదా! అయితే, ( పస్తుతం నడుస్తోంది మాత్రం గ్లూటాథయోన్ ఉత్పత్తుల ట్రెండే..**

చర్మాన్ని కాంతిమంతంగా చేయడంలో ఇదే కీలకం మరి..

శరీరం సహజంగా ఉత్పత్తిచేసే శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్ గ్లూటాథయోన్. ఇందులోని అమైనో ఆమ్లాలు, శరీరానికి హానిచేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను తటస్థపరిచి, వృద్ధాప్య ఛాయలు రాకుండా చూస్తాయి. అంతేకాదు, చర్మానికి మంచి ఛాయ వచ్చేలానూ చేస్తాయి.

**ట్యాన్ తగ్గించి...** ఎన్ని సంరక్షణ పద్ధతులు పాటించినా సూర్యరశ్మి దాడి నుంచి తప్పించుకోవడం కష్టమే కదా! కాసేపు ఎండలో ఉన్నా సరే అతినీల లోహిత కిరణాలు చర్మ కణాలను దెబ్బతీసి, ట్యాన్ ఏర్పరుస్తాయి. ఇలాంటప్పుడు గ్లూటాథయోన్ ఉండే క్రీముల్ని మనం ఎంపిక చేసుకుంటే, శరీరంలో టాక్సిన్లను తొలగించి, క్లియర్ చర్మాన్ని అందిస్తుంది. చర్మంపై రక్షణ కవచంలా ఏర్పడి యూవీ కిరణాల నుంచి రక్షిస్తుంది.



**రిపేర్ చేసి...** వయసుపైబడే కొద్దీ చర్మం సాగే గుణాన్ని కోల్పోతుంది. అప్పుడూ మనకు ఉపయోగపడే మ్యాజిక్ క్రీమ్ ఇదే. ఎందుకంటే చర్మం ఎలాస్టిసిటీని కాపాడడంలో కొలాజెన్ పాత్ర కీలకం. శరీరంలో కొలాజెన్ తయారీకి గ్లూటాథయోన్ తోడ్పడుతుంది. చర్మాన్ని మృదువుగా, యవ్వనంగా మారుస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మొటిమలు, ముడతలు, గీతలను తగ్గిస్తాయి.

**. పిగ్మెంటేషన్‌ను దూరంచేసి...** నల్లమచ్చలు, పిగ్మెంటేషన్ అమ్మాయిల అందానికి గొడ్డలిపెట్టే కదా! ఇలాంటివి తొలగించడమే దీని ప్రత్యేక కోణం మరి. మెలనిన్ ఉత్పత్తిని అంతరాయం కలిగించి, చర్మపు రంగు సమానంగా ఉండేలా చేస్తుంది. నల్ల మచ్చలను రూపుమాపుతుంది. ఇంకేం.. అందాన్ని లాక్ చేసే ఈ ట్రిక్‌ని మనమూ పాటిద్దామా.

# నాన్నా ! ఓ నాన్నా !!



ఆ వేలు పట్టి నడిపిన
నా తొలి అడుగు
తన గుండెలే
నా తొలి అడుగుల నేల
నా ఊయల జోల
శిలువైనా బాధ్యతల విలువగానే
కొలిచే ప్రేమమయుడు
స్వార్థమెరుగని
దయా సంపన్నుడు
కరుణా హృదయుడు
నా రోల్ మెడల్
నా వ్యక్తిత్వ గోల్డ్‌మెడల్
నా దారి దీపం నిత్యనూతన
శ్రమ సౌందర్యపు చైతన్య రూపం
బాధలు పంచని
సంతోషా పూల తోట
యువతరాల నవీనబాట
నా ఊపిరి ప్రదాత
అనంత భావాల నిశ్చబద్ద కావ్యం
తనకంటూ ఏమి మిగిల్చుకోని
తన నిరాడంబర ప్రేమ
నవ్యాతి నవ్యం
ఆర్థిక సంబంధాలే
మాన సంబంధాలైన చోట
మానవ సంబంధాల
చిలక్కొయ్యకు వేలాడుతున్న
చిరుగుల చొక్కా ?
నాన్న! ఓ నాన్న !!
ఏమిచ్చినీ రుణం తీర్చుకోగలను?
ఏ డాలర్ కలలతో
నీ త్యాగం కొలవగలను ?
ఈ నీ బంగారు కొండ కోసం
కనపడని కన్నీటి కొండవైనావు.
బాధ్యతల బరువులు మోసి మోసి
అనుబంధాల పరువు కోసం
ఎన్ని అవమానాలను
దిగమింగావో కదా!
నాన్న! ఓ నాన్న !
నా బాల్యపు ఆనవాలా !
నా గుండె గుడిలో
దివ్య రూపం నీవు
నా ప్రతి కదలికలో
చైతన్య రూపం నీవు
నీవే లేకుంటే
ఆ ఉనికికి అర్థమేది
నా ఆస్తిత్వ సంగీతమా
నా అనుబంధాల సంతకమా
నాన్నా ! ఓ నాన్నా
నీ మమకారమే
నిలువెత్తు మానవత్వం
నీ బాధ్యతల ప్రేమానురాగమే
నన్ను నిలబెట్టు చలన సూత్రం.

# ఆర్జేడి రాఘవరెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం తగదు

### జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లె రమేష్



**ప్రొద్దుటూరు, జూన్ 16, ప్రభాతవార్త:**

జిల్లా ఆర్జేడి రాఘవరెడ్డిపై పట్టభద్రుల ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం త గదని జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లె రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కేవలం అసత్య ఆరోపణలతో రాఘవరెడ్డిపై బురద చల్లడమేనని ఆయన విమ ర్శించారు. ఎలాంటి ఆధారాలు లేకపోయిన గతంలో రాఘవరెడ్డి సీఈఓగా పని విధులు నిర్వహించడమే తప్పని స్వీకరించడం సమంజసం కాదన్నారు. గతంలో విఎన్‌పల్లిలో టీచర్‌గా విధులు నిర్వహించిన ఒక ఉపాధ్యాయుడు అసాంఘీక చర్యల వల్ల శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో ఆ ఉపాధ్యాయుడు కక్షపూ రితంగా రాఘవరెడ్డిపై చేస్తున్న ఆరోపణలు తప్ప నిజాలు లేవని అన్నారు. ప్రభుత్వ అధికారులపై ఆధా రాలు లేని ఆరోపణలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

# లక్ష్య కార్డియాక్ సెంటర్‌లో 39వ ఉచిత వైద్య శిబిరం

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 16, ప్రభాతవార్త:**



ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు ప ట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆ సుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పా తకోట శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం నాడు 39వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇం దులో బాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 48మంది రోగులను ఉచితంగా పరీక్షించి వీరిలో 26మందికి ఉ చితంగా ఈసిజీ మరియు 12మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు.

# చాపాడు ఎస్ఐ వీఆర్‌కు బదిలి

**చాపాడు, జూన్ 16, ప్రభాతవార్త:**

చాపాడు ఎస్ఐ ఆర్వీ కొండారెడ్డి కడప వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఆదివారం జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఏడాది జనవరిలో కడప వీఆర్ నుంచి చాపాడుకు ఎస్ఐగా బ దిలీపై వచ్చారు. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పలు సమస్యలు ఎదుర్కొనక తప్పలేదు. అప్ప టి అధికార వైకాపా పార్టీకి కొమ్ముకాస్తున్నారనే ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు ఎదుర్కోవడంతో పాటు పె న్నా కుందూ నదుల నుంచి యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నప్పటికి పట్టించుకోలేదనే విమ ర్శలు వెల్లువెత్తాయి. ఇటివల జరిగిన సార్వత్రికక ఎన్నికలలో చిన్న గురువలూరు గ్రామంలో జరిగిన ఘట నకు సంబంధించి పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని ఈ కేసులో ఆయనకు ఉన్నతాధికారుల నుంచి సంజాయిషీ నోటీసులు జారీ అయ్యాయి. ఈ తరుణంలో కొండారెడ్డి కడప వీఆర్‌కు బదిలీ అయ్యారు. అకస్మాత్తుగా బదిలీ కావడంతో ఈ విశయం అందరిలో చర్చనీయాంశంగా మారింది. ఈయన స్థానంలో మరొక నూతన ఎస్ఐకి బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది.

# కురబాని.. కురబాని.. కురబాని..

**వేంపల్లె, జూన్16 ప్రభాతవార్తః**

త్యాగానికి ప్రతీక దాణ గుణం పెంపొందించే పండుగ బక్రీద్ పండుగ. బక్రీద్ పండుగ సగటు మ నిషిలో దాణ గునాన్ని మాటమీద కట్టుబడి ఉండటం దైవమార్గంలో ఎటువంటి త్యాగాలకైనా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగడం నేర్పిస్తుంది. సమాజంలో ఎంతోమందికి ఆదర్శంగా తీర్చిదిద్దే పండుగ బక్రీద్. చివరి ప్రవక్త మహమ్మద్‌సల్లేల్లావలె సలాం గారు అల్లా ఆదేశంతో ప్రతి ముస్లీం ఎవరైతే ఆర్థిక స్తోమత కలిగి ఉంటారో అటువంటి ప్రతి ముస్లీం కురబానీ వాజిద్ ఖచ్చితంగా పాటించవలసిన అల్లా ఆదేశం. బక్రీద్ పండుగలో పవిత్ర యాత్ర హజ్ మరియు కురబాని రెండు ముఖ్యమైన ప్రార్ధనలు హజ్ యాత్ర కోసం సౌదీలోని పవిత్ర మక్కా మరియు మదీనా నగరాలకు వెల్తారని అయితే కురబానీ కోసం ఎక్కడికి వెల్లే అవసరం లేకుండా తమ నివాస స్థలాలలో చేసుకుంటారు. పండుగ అంటే కేవలం కొత్త బట్టలు వేసుకునే మంచి వంటకాలు చేసి జంతువుల కురబాని ఇవ్వడమే కాదు. ఈపండుగ ద్వారా మను షుల త్యాగ గుణం పెంపొందించడం ముఖ్య ఉద్దేశం, భగవంతుని ఆదేశానుసారం మనిషి తనకు ఇష్ట మైన ప్రతి పాత్రమైన వాటిని త్యాగం చేయాలి. అలాగే తనలోని చెడును వదిలి మంచిని అలవర్చు కోవాలి. బక్రీద్ పండుగ సందర్భంగా చేసే కురబాని గురించి దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలకు కుల మతాలకు అతీతంగా ఆర్థికలాభం చేకూరుతుంది. బక్రీద్‌పండుగలో స్తోమత ఉన్న ప్రతి ముస్లీం సోదరుడు కురబాని ఇచ్చి తమ పాపాలను తొలగిస్తూ నిరుపేద ముస్లీం సోదరులను ఆదుకుంటారు.

# రవాణాశాఖ మంత్రిని కలిసిన బొంబాయ్ ఏజాస్‌ఖాన్

**చిన్నమండెం, జూన్ 16, ప్రభాత వార్త :**



మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, టి డిపి నాయకుడు బొంబాయ్ ఏజాస్ అలిఖాన్ ఆదివారం రవా ణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని రాయచో టిలోని తెలుగుదేశం కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఆయనకు మంత్రి పదివి రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఏజాస్‌ను ఆయన అప్యాయంగా పలకరించారు. చి న్నమండెంలో జరిగిన ఎన్నికల నిర్వహణపై మాట్లాడారు. ఆ యనను కలిసిన వారిలో షాజహాన్, ముషేబ్, షిజాయత్ తదితరులు ఉన్నారు.

# మంత్రి ఫరూఖ్‌ను కలిసిన తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు

**బద్వేలు అర్బన్, జూన్ 16 ప్రభాతవార్త :**

రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌ను ఆదివారం నంద్యాలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాష కలిసి పూలమాలలు, శాలువాతో స త్కరించి మమెంటోను అందజేశారు. అనంతరం జహంగీర్ బాష మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి రాష్ట్ర మంత్రి వర్గంలో ఫరూఖ్ మంత్రి పదవి దక్కించుకోవడం హర్షనీయమన్నారు. ఫరూఖ్ నేతృత్వంలో మైనా ర్టీలు అభివృద్ధి చెందుతారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కంభం శివానందరెడ్డి, సిరిగిరి పల్లె ముస్తఫా, రసూల్, మహబూబ్‌బాష , రఫి, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బస్‌స్టేషన్లలో ఖాళీగా ఉన్న స్టాల్స్ టెండర్లకు దరఖాస్తు చేసుకోండి

**బద్వేలు అర్బన్, జూన్ 16 ప్రభాతవార్త :**

బద్వేలు బస్‌స్టేషన్ పరిధిలో 21 షాపులకు మరియు పోరుమామిళ్ల బస్‌స్టేషన్ లకు సంబంధించి 8 మరియు కలసపాడు బస్‌స్టేషన్‌లో 1 మొత్తం 30 ఖాళీగా ఉన్న షాపులకు ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు టెండర్లు పిలిచరు. ఏపీఎస్ఆర్‌టీసీ బద్వేలు డిపో మేనేజర్ ఆఫీసు మరియు ఇతర డి పో కార్యాల యాలలో పనివేళ్లలో ఈనెల 14 నుంచి 27వ తేది వరకు జరుగుతుందని, పూర్తిచేసిన ఫారాలను 28వ తేది 2 గంటలలోపు డిస్ట్రిక్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు మాత్రమే వేయవలెనన్నారు. అదేరోజు సాయంత్రం 3 గంటలనుంచి టెండరుదారుల సమక్షంలో తెరవబడునన్నారు.

# కాల భైరవ స్వామి గుడిలో పూజలు

**కడప వైద్యవిభాగం, జూన్ 16, ప్రభాతవార్త:**

కడప నగరంలో నానాపల్లె, ఎంఎస్ కొట్టాలలో ఉన్న కాల భైరవ స్వామి గుడిలో టీడీపీ పొలిట్ బ్యూ రో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం పాత కడప కృష్ణారెడ్డి నిర్వహించిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గో సంరక్షణ యాక్ట్ అమలు చేయాలి



ప్రొద్దుటూరు క్రైం, జూన్ 16, ప్రభాతవార్త:

గోవులను సంరక్షించాలని శివశక్తి మరియు వీహెచ్‌పీ, గో సంరక్షణ సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొల్లవరం పరిధిలో ఆధారాలతో సహా 15వ తేదీ రాత్రి పోలీసుకు గోవులను హింసించే వారిని పట్టించామని వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వన్‌టౌన్ సీఐకి వినతిపత్రం ఇచ్చామని ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామన్నాని వారిని శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, విజయకుమార్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సుగవాసి

రాయచోటి, జూన్ 16, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నియోజకవర్గం అభివృద్ధితో పాటు అన్నమయ్య జిల్లా అభివృద్ధికి పాటుపడేలా కృషి చేద్దామని రాష్ట్ర రవాణా, సమాచార, యువజన సర్వీసుల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు సూచించారు. రాంప్రసాద్‌రెడ్డి మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకొని మొట్ట మొదటి సారిగా రాయచోటికి విచ్చేసిన సందర్భంగా సుగవాసి ప్రసాద్‌బాబు సంజీవనగర్ కాలనీలో ఆయన ఇంటికెళ్లి పూల బొకే ఇచ్చి దుశ్శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు వారు ఏకాంతంగా పలు విషయాలపై చర్చించారు. గత ప్రభుత్వంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై చోటు చేసుకున్న పరిణామాలపై వారు సుధీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలకు అండగా నిలిచేందుకు సూచనలు చేసుకున్నారు. అదే విధంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధి పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడుకున్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



కడప వైద్యవిభాగం, జూన్ 16, ప్రభాతవార్త:

కడప నగరంలోని ఎమ్మెల్యే స్వగృహంలో 27వ డివిజన్ టీడీపీ నాయకులు సజ్జాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవిరెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధితో పాటు ప్రజలకు ఉత్తమ సేవలందించి ఎమ్మెల్యేగా మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటేల్ హోటల్ అజహర్, అమర్, మౌలాలి, ఖాజా, సైపుల్లా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో 32 యూనిట్లు రక్త సేకరణ




కడప వైద్యవిభాగం, జూన్ 16, ప్రభాతవార్త:

అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా కడప బ్రాంచ్ పిలుపు మేరకు కడప నగరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (రిమ్స్)లో రక్తసేకరణ కార్యక్రమం జరిగింది. అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఇండియా హానీ సెక్రటరీ డా.గిరిధర్ ఆధ్వర్యంలో రక్తసేకరణ కార్యక్రమం జరిగింది. రిమ్స్ మెడికల్ కాలేజ్, ఫాతిమా కాలేజ్ యూజీ అండ్ పీజీ విద్యార్థులు అదే విధంగా ఫ్యాకల్టీ మెంబర్లు సైతం రక్తదానం చేశారు. 32 యూనిట్లు సేకరించారు. బ్లడ్ బ్యాంక్ ఎంఒ డా.రాజేంద్ర మెడికోస్‌తో ఈ కార్యక్రమం నిర్వహించారు. సర్జరీ ఫ్యాకల్టీ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ డాక్టర్లు మనుల్ల శ్రీదర్‌రెడ్డి, మెంబర్లు మధుసూదన్ పాల్గొన్నారు.

## రక్తదాన ప్రచారకుడు కరీముల్లాకు సత్కారం

కడప వైద్యవిభాగం, జూన్ 16, ప్రభాతవార్త:



కడప నగరంలో దాదాపు మూడు సంవత్సరాల నుంచి రక్తదానంపై ప్రచారం చేస్తూ రక్తదాన కరపత్రాలను యువతకు విద్యార్థులకు, ప్రజలకు పంచుతూ సేవలందించిన రెడ్ క్రాస్ సభ్యులు రాయల్ రషీద్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లాకు మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి బిల్డప్ వద్ద ఉన్న వారి కార్యాలయంలో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానంపై ప్రచారం ఎంతో అవసరమని రాబోవు రోజుల్లో కూడా ఇలాంటి ప్రచారం చేపట్టాలన్నారు.

# ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డికి అభినందనల వెల్లువ

కలికిరి, జూన్ 16, ప్రభాతవార్త:

పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా, పీలేరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు నగిరిపల్లెకు చేరుకొని దుశ్శాలువాలతో సన్మానించి బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పీలేరు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి జయప్రకాష్, హాస్టల్ వార్డెన్లు హరి, రవీంద్ర, లత, మాధవి, ఎ.ఝాన్సి, కుస్మా, రమాదేవి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం

కలికిరి, జూన్ 16, ప్రభాతవార్త:



పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి ఆదివారం చీకటిపల్లె పంచాయతీ రంగనాథపురం గ్రామంలో మాజీ సర్పంచ్ బి.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. రంగనాథపురం గ్రామంలో నల్లవీర గంగమ్మ జాతర నిర్వహించారు. ఈ జాతరకు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఆయన సోదరులు బి.సురేష్‌కుమార్‌రెడ్డి, స్వరూప్‌కుమార్‌రెడ్డిలు ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే, ఆయన సతీమని నల్లారి తనూజారెడ్డిలు హాజరై నల్లవీర గంగమ్మను దర్శించుకొని పూజలు నిర్వహించారు. రంగనాథపురం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, శ్రీనివాస జూనియర్ కళాశాలల ఛైర్మన్ వెంకటరెడ్డి, మద్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, నాయకులు ఎం.ఆనందరెడ్డి, వెంకటపతి, కొటాల చలయ్య, మాజీ జడ్పీటీసీ మాలతి, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, మైనార్టీ నాయకులు మునాఫ్, వైజాగ్ బాషా, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవ ఖవాతును విజయవంతం చేద్దాం

పీలేరు, జూన్ 16 ప్రభాతవార్త:

మందకృష్ణ ఆదేశానుసారం అన్నమయ్యజిల్లా నియోజకవర్గ కేంద్రంలోని తితిదే కళ్యాణమండపంలో ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పీ అనుబంద సంఘాలు పీలేరు నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగ హాజరైన ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ, జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాదిగలు హాజరై సంయుక్తంగా మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ మహాజన నేత మందకృష్ణ మాదిగ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ లక్ష్యసాధనకై 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్నారని మందకృష్ణ మాదిగ అకుంఠిత దీక్షా పోరాట ఫలితంగా త్వరలోనే వర్గీకరణ ప్రతిఫలాలు శ్రీమందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీయస్ ఆవిర్భావ దినోత్సవం జూలై 7న వరంగల్ కేంద్రంగా జరుగు మాదిగల ఆత్మగౌరవ ఖవాతు ప్రపంచం మొత్తం మాదిగల వైపు చూసేవిధంగా ఉండాలని అందులోభాగంగానే ఈక్షణం నుంచి ఈ నెల 21వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామ కమిటీలు పూర్తిచేయాలని 22న గ్రామ కేంద్రాలుగా సన్నాహక ఖవాతు నిర్వహించాలి 23 నుంచి 30వ తేదీ వరకు అన్ని మండల కమిటీలు పూర్తిచేయాలి. జూలై 01న అన్ని మండల కేంద్రాల్లో సన్నాహక ఖవాతు నిర్వహించాలి. జూలై 03న జిల్లా కమిటీలను సంపూర్ణంగా పూర్తిచేయాలి, జూలై 05న జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలిలో పెద్ద ఎత్తు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న దుడ్డు రామకృష్ణ మాదిగ

నయువత, విద్యార్థులు, నిరుద్యోగులు మహిళలు నూతన కమిటీలతో సన్నాహక ఖవాతు నిర్వహించాలి. జూలై 6న అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేసి జూలై 7న వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ ఖవాతు విజయవంతం చేయడానికై కుటుంబ సభ్యులతో సహా చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ శ్రీనివాసులు, ఎమ్మార్పీయస్ నాయకులు నరసింహులు మాదిగ, గంటపార చరణ్ మాదిగ,శ్రీనివాసులు మాదిగ, రవీశ్వర మాదిగ, శ్రీరాములు, గురుప్రసాద్ మాదిగ, రాజేష్ మాదిగ, దండు రమణ మాదిగ, నాగరాజు మాదిగ, రాజశేఖర్ మాదిగ, అన్నవరం మాదిగ, జయచరణ్ మాదిగ, కళ్యాణ మాదిగ పాల్గొన్నారు.

## ఎపీయస్ఆర్టీసీ ఎన్ఎంయూఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



పీలేరు, జూన్ 16 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరి మండలం నగిరిపల్లెలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని ఆదివారం ఏపీఎస్ఆర్టీసీ ఎన్ఎంయుఏ అసోసియేషన్ పీలేరు డిపో కమిటీ జిల్లా కార్యదర్శి పీయస్ఎం రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిపో డిఎం బండ్లకుమార్, అసిస్టెంట్ మేనేజరు సుబ్బమ్మలు ఎమ్మెల్యే గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిపో అధ్యక్షులు సీవీ.రమణ, పీవీ.నాయుడు, యస్‌వీఆర్ నాయుడు, ఎంఆర్ నాయక్, ఎంఎస్ నాయక్, రమేష్, ఏవి. రణ తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

మదనపల్లె, జూన్ 16 ప్రభాతవార్త :

త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని మదనపల్లె ఎమ్మెల్యే ఎం.షాజహాన్‌బాషా అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగ నిరతి స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం బాధ్యతాబావం అలవర్చుకోవాలని ఆయన కోరారు. ప్రజలందరికి అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాక్షించారు. మత సామరస్యం వెల్లివిరియాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# పార్టీలకతీతంగా పనిచేశా

రైల్వేకోడూరు, జూన్ 16, ప్రభాతవార్త:

తాను రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సందర్భంలో పార్టీలకు అతీతంగా పనిచేశానని, అదే విధంగా ప్రభుత్వం లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ కారాయ్యలయంలో రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక విలేకరుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తనపై రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు చూపించిన అభిమానం మరవనని ముఖ్యంగా తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని మిథున్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం లేకున్నా వైసీపీ కార్యకర్తలు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని అదేవిధంగా కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అమర్నాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త గుండె నిబ్బరంతో పార్టీకి సేవలు అందించాలని ఆత్మ స్థైర్యంతో పార్టీకి పని చేయాలని అన్నారు. గెలుపు ఓటములను సర్వసాధారణంగా తీసుకొని కక్ష సాధింపులు మాని, అభివృద్ధి సాధించాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి రామిరెడ్డి ధ్వజరెడ్డి,చెవ్వు శ్రీనివాస్ రెడ్డితో పాటు సర్పంచులు దార్ల చంద్రశేఖర్,ఆనాల చెంగల్రెడ్డి,యజ్ఞం చంద్రశేఖర్,నాయిని హరికృష్ణా రెడ్డి, అన్వర్ భాష కోడూరు మస్తాన్, షఫీ, మజీద్, యామల రాజా, కొప్పల శంకరయ్య,దొంతి రెడ్డి రాజారెడ్డి,కృష్ణారెడ్డి వినోద్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మీ సేవ కేంద్రాలను పునరుద్ధరించండి

పీలేరు, జూన్ 16 ప్రభాతవార్త:

మీసేవ కేంద్రాలను తిరిగి పునరుద్ధరించాలని నియోజకవర్గ మీ సేవ కేంద్రాల నిర్వాహకులు కోరారు. ఈమేరకు కలికిరి మండలం నగిరిపల్లెలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. 20ఏళ్లుగా మీ సేవ కేంద్రాలను నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సేవలు అందిస్తున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2019 నుంచి వైకాపా ప్రభుత్వం మీసేవ కేంద్రాలను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. మీసేవ కేంద్రాలకు తిరిగి పాత పద్దతిలోనే కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో గిరినాధ్, శ్రీధర్, అబ్బాస్, చలపతి, రమణ, మహమ్మద్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల పెన్షన్

# పెంపుపై హర్షం

దివ్యాంగులతో తెదేపా జాతీయనేత ఎమ్మెల్యే నల్లారి



ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న దివ్యాంగులు

పీలేరు, జూన్ 16 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరిలో ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కలికిరి మండలంలోని ఫత్తేగడ పంచాయతీ తమ స్వగ్రామం నగిరిపల్లెలో ప్రత్యేక ప్రతిభావంతులైన దివ్యాంగుల సంఘం ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డికి శాలువతో ఘనంగా సన్మానించారు. గత వైకాపా ప్రభుత్వ పాలకుల అక్రమాలపై ఎదురొడ్డి ఉక్కుపాదం మోపి రాష్ట్రంలోనే ఎదురులేని నాయకుడిగా నియోజకవర్గంలో తన ప్రత్యర్థిపై 25వేల ఓట్లు మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డిని దివ్యాంగుల సంఘం అభినందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కొలువుదీరిన కొత్త ప్రభుత్వం చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారని తమ పని తను చేసుకోలేని స్థితిలో ఉన్న దివ్యావంగులను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా రూ.3వేలు ఇస్తున్న పెన్షన్ రూ.6వేలకు పెంచారని అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలనకు స్వస్తి పలికి అరాచక పాలనను తరిమికొట్టి రాజ్యాంగాన్ని ఏమాత్రం గౌరవించని అసమర్థపాలకున్ని ఓడించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివద్ధి వైపు నడిపించే సమర్ధుడైన చంద్రబాబును సీఎం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చలపతి, వెంకటరమణ, లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి, నాగలక్ష్మీ, భారతి, గౌస్‌బాష మణి ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## జోయాలుక్కాస్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం

కడప వైద్యవిభాగం, జూన్ 13, ప్రభాతవార్త:

కడప నగరంలో నవీకరించబడిన షోరూం పున: ప్రారంభించడం శుభ పరిణామం. వైభవోపేతమైన పున: ప్రారంభోత్సవాన్ని సంబరం చేయడానికి గోల్డ్, డైమండ్స్, ప్రెషస్ మరియు సిల్వర్ జ్యూవెలరీ యొక్క అన్ని మజూరీ ఛార్జీలపై ఫ్లాట్ 50% ప్రారంభోత్సవ డిస్కౌంట్‌ను అందించడానికి జోయాలుక్కాస్ ముందుకు వచ్చిందని ఆ సంస్థ ఛైర్మన్ జోయ్ ఆలూక్కాస్ అన్నారు. జోయాలుక్కాస్, వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలరీ, ఆధునిక షోరూం అని, డిజైన్స్‌తో కూర్చిన కలెక్షన్లతో, సదుపాయాలతో కస్టమర్ సర్వీసులతో కూడిన సాటిలేని జ్యువెలరీ షాపింగ్ మాల్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కడపలో జోయాలుక్కాస్ జ్యువెలరీ పున: ప్రారంభించారు. కడపలో మా షోరూంను పున: ప్రారంభించడానికి ఆనందిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు ఇంతకు ముందు కంటే మరింత ఘనంగా ఉందని, అద్భుతమైన డిజైన్ల శ్రేణి సేవలు, నాణ్యత పట్ల అంకిత భావాన్ని కృషి చేసినట్లు చెప్పారు. కస్టమర్లు అన్ని రకాల డిజైన్లను రూపొందించడం జరిగిందన్నారు. కడపలో పునరుద్దరించబడిన షోరూం అభివృద్ధితో సౌకర్యవంతమైన షాపింగ్ వాతావరణం రూపొందించబడిందన్నారు. ప్రతి ఆభరణం వివరాలను తయారు చేసిన శాశ్వతమైన క్లాసిక్స్ నుంచి సమకాలీన డిజైన్ల వరకు విస్తృత శ్రేణి జ్యువెలరీని కస్టమర్లు అన్వేషించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

## చౌడమ్మకు మొక్కులు చెల్లింపు



గాలివీడు, జూన్ 16(ప్రభాతవార్త):

ముఖ్యమంత్రిగా చంద్రబాబు, కేబినెట్ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఎన్నికైనందుకు పూలికుంట, బోరెడ్డిగారిపల్లెకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలికుంటలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవతలకు ఆదివారం 303 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాల్గో సారి ముఖ్యమంత్రిగా, రాయచోటి నియోజకవర్గానికి ప్రథమంగా రాముడు మంత్రిగా ఎన్నిక కావడంతో సంబరాలు జరుపుకుని స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్‌రఫీ, మాజీ వాటర్‌షెడ్ ఛైర్మన్ రెడ్డిప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజనమ్మ , మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొండారెడ్డి, మహిళా నాయకురాలుసులో చనమ్మ, యువగళం సభ్యులు సాయిప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు రామాంజులరెడ్డి, వెంకట్రామిరెడ్డి, శివశంకర్, వీరాంజనేయులు, అ శోక్ పద్మనాభ, శివకృష్ణ, దళిత నాయకులు వెంకటరమణ, మల్లిఖా ర్జున, రమణ తదితరులు పాల్గొన్నారు.

### కళాకారుల సంఘం అధ్యక్షునిగా శివశంకర్‌రెడ్డి

కురబలకోట, జూన్ 16 ప్రభాతవార్త :



తంబళ్ళపల్లెలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి కళాకారుల సంఘం అధ్యక్షునిగా కురబలకోట మండలం అడివిపల్లెకు చెందిన ఎం.శివశంకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని ఆరుమండలాలకు చెందిన కళాకారులు శివశంకర్‌రెడ్డిని సంఘం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు.

## బక్రీద్‌కు ఈద్గాలు ముస్తాబు

కురబలకోట, జూన్ 16 ప్రభాతవార్త:

మండలంలో సోమవారం నిర్వహించే బక్రీద్ పండగకు ఈద్గాలను ముస్తాబు చేశారు. ఈద్గాల వద్ద పరిసరాలను పరిశుభ్రం చేసి టెంట్లు, షామియానాలు ఏర్పాటు చేశారు. అక్కడ ముస్లింలు బక్రీద్ పండగ ప్రత్యేక ప్రార్థనలు ఉదయం నిర్వహించనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లును సిద్ధం చేశారు.

## తంబళ్ళపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి

మదనపల్లె, జూన్ 16 ప్రభాతవార్త :



తంబళ్ళపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా దాసరిపల్లె జయచంద్రారెడ్డిని కొనసాగించాలని జిల్లాల టిడిపి ఉపాధ్యక్షులు తుమ్మచెట్లపల్లె సూరి విన్నవించారు. ఆదివారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జి.శంకర్‌యాదవ్‌కు 48వేల మెజార్టీతో పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిపై ఓడిపోయారని తెలిపారు. ఆతరువాత టిడిపి కార్యకర్తలను ఎవరూ పట్టించుకోలేదన్నారు. వైసిపి హాయాంలో దౌర్జన్యాలు, భూకబ్జాలు, ఇసుక, మైనింగ్ మాఫియా, అక్రమ కేసులు పెట్టిన ఆదుకునేవారు లేకపోయారు. ఇలాంటి సమయంలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఢీ కొనే నాయకుడే కరువైన సమయంలో అనేక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న దాసరిపల్లె జయచంద్రారెడ్డిని టిడిపి గుర్తించి ఎమ్మెల్యే టికెట్ అనేక వ్యయ ప్రయాసాలు పడి దక్కించుకొన్నారు. ఈయనను గెలిపించాలని పార్టీ సీడ్ మల్లికార్జుననాయుడుకు అధిష్టానం కోఆర్డినేటర్‌గా ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో జయచంద్రారెడ్డికి కేవలం 10వేల ఓట్ల తేడాతో ఓటమి చెందారన్నారు. అనంతరం టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్రమంత్రి నారా లోకేష్‌లు తంబళ్ళపల్లె టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా జయచంద్రారెడ్డినే కొనసాగించాలని నిర్ణయం తీసుకోనున్నట్లు తుమ్మచెట్లపల్లె సూరి విన్నవించారు.

మంత్రి మండిపల్లె ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డితో బేటీ..!

పీలేరు, జూన్ 16 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరిలోని నగరిపల్లెలో తెలుగుదేశం కూటమి పార్టీ రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి గెలుపొంది తొలిసారి రవాణా, యువజన క్రీడల శాఖ ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డితో మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం బేటీ అయ్యారు. అనంతరం కిషోర్‌కుమార్‌రెడ్డి ఆయనతో కలిసి పుష్పగుచ్చం సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగి నూతనంగా మంత్రి పదవి చేపట్టిన మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డికి కిషోర్‌కుమార్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మొదటి సారి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పదవి చేపట్టడం హర్షణీయమన్నారు. అలాగే రాష్ట్ర నియోజకవర్గ ప్రజల సమస్యలకు పరిష్కారం చేస్తూ అందరికి అందుబాటులో ఉండాలని కోరారు.

ఫోటోరైటప్: కిషోర్‌కుమార్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం సమర్పిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి(4)

# విద్యార్థుల ఎదుగుదలకీ ప్రతిభా పురస్కారాలు

**కడప కార్పొరేషన్, జూన్ 16, ప్రభాతవార్త:**

విద్యలో పద్మశాలీయ విద్యార్థినీ విద్యార్థులు మరింత ఉన్నత స్థితికి ఎదగాలనే ఏకైక లక్ష్యంతో గత 15 సంవత్సరాలుగా పదో తరగతి, ఇంటర్ విభాగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేస్తున్నట్లు పద్మశాలీయ సేవా సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆ మేరకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు పద్మశాలలీయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఫాదర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక పద్మశాలీయ భవన్ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అవ్వారు వెంకట సుబ్బయ్య, అధ్యక్షులు అవ్వారు సుబ్బరాయుడు, కార్యదర్శి జానపాటి బాల యానాదయ్య మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోగలరన్నారు. విద్య దొంగలించబడేది కాదని తద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం విద్యా కమిటీ కన్వీనర్ డా.ఎంసీ వెంకట సుబ్బయ్య, సభ్యులు బబి.వెంకట సుబ్బయ్య, అవ్వారు వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయుడు చిన్న సుబ్బరాయుడు, ట్రెజరర్ సుబ్బరాయుడుతో పాటు జిల్లా నలుమూలల నుంచి పలువురు విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ

**రాయచోటి, జూన్ 16, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదివారం రవాణా క్రీడా యువజన శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ఆయన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు పలు విషయాలపై సుధీర్ఘంగా చర్చించారు. మంత్రిగా ఎన్నికైనందుకు మండిపల్లికి ఎస్పీ హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో శాంతి భద్రతలపై ఎస్పీ కృష్ణారావుతో మంత్రి మండిపల్లి కాసేపు పలు విషయాలపై చర్చించారు.



# రైల్వేకోడూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



విలేకరులతో మాట్లాడుతున్న ముక్కా రూపానంద రెడ్డి



రూపానందరెడ్డిని సన్మానిస్తున్న అధికారులు అనధికారులు

**రైల్వేకోడూరు, జూన్ 16, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి అవ్వగానే ఐదు అద్భుత పథకాలపై సంతకాలు చేయడం చారిత్రాత్మకం అని టిడిపి రైల్వేకోడూరు ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి ఆదివారం స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి రైల్వేకోడూరు అభివృద్ధి చేస్తామని ప్రజల్ని అడ్డగా ప్రజలందరూ ఓట్లు వేసి మంచి మెజార్టీతో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరవ శ్రీధర్ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు. నియోజవర్గ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని ఐదు సంవత్సరాలలో వైయస్సార్సీపి పార్టీ అన్ని విధాల సర్వ నాశనం చేసిందని అన్నారు. రైల్వేకోడూరులో ప్రధానంగా వాగేటి కోన రిజర్వాయర్ ను పరిశీలించి దాన్ని విస్తరించి నీటిని భారీగా స్టోర్ చేసేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా గాలేరి నగరి పూర్తిచేసి నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరు అదే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరతామన్నారు. రైల్వేకోడూరు అవసరమైన గుంజన నదికి రక్షణ గోడ నిర్మించి వాటర్ ఇంకెలా చెక్ డాములు ఏర్పాటు చేస్తామన్నారు. సబ్ రిజిస్టర్ ఆఫీసు, వెంకటగిరి రోడ్డు కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా రైల్వేకోడూరుకు ఆర్టీసి బస్టాండ్ ఏర్పాటు చేస్తామన్నారు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు పునరంకితం మవుతామన్నారు. వైయస్సార్సీపి పార్టీ గాని తెలుగుదేశం పార్టీ మరే ఇతర పార్టీల నాయకులు అయినా దౌర్జన్యాలకు అక్రమ ఆక్రమణలు, నిర్బంధనలకు పాల్పడితే తన మన బేధం లేకుండా ఉపేక్షించేది లేదన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ సంయుక్త నాయకత్వంతో రైల్వేకోడూరు నియోజకవర్గానికి అభివృద్ధి బాటలు వేస్తామన్నారు. అదే విధంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు మంచి హాస్టల్ వసతి తోపాటు రైల్వేకోడూరు అవసరమైన పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలకు కూడా స్థాపించేందుకు ముఖ్యమంత్రికి విన్నవిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐదు అద్భుత పథకాలపై సంతకాలు చేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు మెగా డీఎస్సీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కొరకు 4000 రూపాయలు ఫించను పెంచుతూ, స్కిల్ డెవలప్మెంట్ తో ఉపాధి అవకాశాలు అన్న క్యాంటీన్లు ఏర్పాట్లు పై ఐదు ఒతకాలు చేసి చరిత్రలో నిలిచారన్నారు. ఈ ఐదు పథకాల ద్వారా లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధితో పాటు లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు రైతులకు భూ రక్షణ ఏర్పడుతుందని ఆయన అన్నారు రైల్వేకోడూరు ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు త్వరలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జోగినేని మనీ మాజీ ఎంపీపీ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు. ఎన్డీఏ జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు కోసం కృషి చేసిన టిడిపి ఇంచార్జ్ ముక్కారూపానందరెడ్డిని నియోజకవర్గంలోని వివిధ శాఖాల అధికారులు, అనదికారులు, టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రూపానందరెడ్డి వద్దకు తరలి వచ్చి ఆయనను గజమాలతో పూలదండ్లతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# నల్లారి తనూజారెడ్డికి ఘనస్వాగతం



**కలికిరి, జూన్ 16, ప్రభాతవార్త:**

మండలంలోని రంగనాథపురం గ్రామానికి ఆదివారం విచ్చేసిన ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డికి మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి ఆయన సతీమణి మాజీ సర్పంచ్ నీలావతి, సునీత, కవిత, లలిత, శైలజ, హేమలతల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు నల్లారి తనూజారెడ్డికి ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తనూజారెడ్డి మాట్లాడుతూ నల్లవీర గంగమ్మ తల్లి జాతరకు తనను తన భర్త ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డిని ఆహ్వానించడం సంతోషకరమన్నారు. తమ నల్లారి కుటుంబం ఎల్లప్పుడు ప్రజా సేవలో ముందుంటుందన్నారు.

# ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డిని కలిసిన నాయకులు

**కమలాపురం, జూన్ 16, ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డిని ఆదివారం జె.కొత్తపల్లి గ్రామ పంచాయతీ టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి, పంచాయతీ నాయకులు గణపతి, ఐటీడీపీ నాయకులు బాబా ఫకృద్దీన్, రఘు, మురళీ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# కిటకిటలాడిన అంగళ్ళు గొర్రెల సంత

**కురబలకోట, జూన్ 16 ప్రభాతవార్త :**



మండలంలోని అంగళ్లులో శనివారం జరిగిన గొర్రెల సంత కిటకిటలాడింది. బక్రీదు పండుగను పురష్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో గొర్రెలు రైతులు భారీ సంఖ్యలో గొర్రెలు, మేకలు, పొటేళ్లను తీసుకొచ్చారు. ముస్లిం సోదరులు బక్రీదును పురష్కరించుకొని ఆరోగ్యవంతమైన పొటేలు, మేకపోతులను ఖుర్బాని ఇవ్వడం ఆనవాయితీ. ఈ పండుగకు ముస్లింలు అధిక సంఖ్యలో మేకపోతులు, పొటేళ్ళను ఖుర్బాని ఇచ్చేందుకు ఎక్కువ ధరలను చెల్లించి కొనుగోలు చేశారు. ఈ పండగకు కిలో రూ.900నుంచి 1000ల వరకు ధర పలికేటట్లుగా కొనుగోలు చేశారు. బెంగుళూరు, చింతామణి, కొలార్, తమిళనాడులోని వేలూరు, చెన్నై, అన్నమయ్య జిల్లా నుంచి రాయచోటి, కడప, అనంతపురం జిల్లా నుంచి చిత్తూజిల్లాల నుంచి ముస్లింలు ఎక్కువ మంది విచ్చేసి జివాలను కొనుగోలు చేశారు. గొర్రెల సంతలో క్రయవిక్రయాలతో ట్రాఫిక్ స్థంభించింది. పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్దరించారు.

# శిల్పారామంలో ఆటా.. పాటా..

**కడప కార్పొరేషన్, జూన్ 16, ప్రభాతవార్త:**

సాయం సంధ్య వేళల్లో పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో కడప శిల్పారామంలో చిన్నారులు తమ ప్రతిభతో వీక్షకులను అలరించారు. ఆదివారం కడప శిల్పారామంలోని శిల్ప కళావేదికపై మిస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో బద్వేలు ప్రాంతానికి చెందిన భవాని డ్యాన్స్ అకాడమీ పల్లె, జానపద, సినీ నృత్యాలతో కడప వాసులను అలరించారు. శిల్పారామం పరిపాలనాధికారి మునిరాజు మాట్లా డుతూ సోమవారం బక్రీద్ సందర్భంగా శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## రాష్ట్రంలో కూటమి అఖండ విజయానికి

# వైసీపీ అరాచక పాలనకు నిదర్శనం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు

**ప్రొద్దుటూరు, జూన్ 16, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన కూటమి అభ్యర్థులు భారీ మెజారిటితో అఖండ విజయానికి వైసిపి ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శణమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక పీఎన్ఆర్ కళ్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అనూహ్య విజయాన్ని అందుకున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు మరియు గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్ సొంత ఉమ్మడి కడప జిల్లాలో అభ్యర్థులు ఏడూ సీట్లు సాధించడం సంతోషకరమన్నారు. అనకాపల్లిలో బిజెపి ఎంపీ అభ్యర్థిగా నా సోదరుడు సీఎం రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన అరాచకాలే టిడిపి కూటమికి ఇంత ఘన విజయాన్ని అందించాయన్నారు. ఎందుకు ఓటమి చెందామో తెలుసుకోవాల్సిన పరిస్థితులలో సిగ్గులేకుండా ఈవీఎంలను తప్పు పట్టడం వారి అజ్ఞానానికి అద్దం పడుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు తన అహంకారంతో నియోజకవర్గంలో టిడిపిని భూస్థాపితం చేస్తానని ప్రగల్భాలు పలికారని నేడు ఆయనే భూస్థాపితం అయ్యాడని అన్నారు. ఇప్పటికైన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అహంకారం తగ్గించుకోవాలని హితవు పలికారు. భవిష్యత్తులో వైసిపి ప్రభుత్వం వచ్చే ప్రసక్తే లేదని అన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీని తెలుగుదేశం పార్టీ పాలనలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ కూటమి విజయం అనంతరం సీఎం చంద్రబాబు ఐదు అభివృద్ధి కార్యక్రమాలకు సంతకాలతో ప్రజాపాలన ప్రారంభించారని తొందర్లోనే సూపర్ సిక్స్ పథకాల అమలుకు శ్రీకారం చుడతారన్నారు. మాజీ ఎమ్మెల్యే నాడు శివపార్వతుల సాక్షిగా ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పారని ఎప్పుడు తీసుకుంటున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. 11ఏళ్ల పాటు రాజన్న క్యాంటీన్ కొనసాగిస్తామని ఎన్నికల కోడ్ ముగిసినా మొదలు పెట్టలేదన్నారు. దేవాలయాలకు, మసీదు, చర్చిలకు మీరు ఇస్తానన్న నిధులు ఎప్పుడు ఇస్తారని ఇవ్వకపోతే ప్రజలకు క్షమాపన చెప్పాలని కోరారు. టిడిపి నాయకులు కామిశెట్టి బాబు మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజలు విసిగిపోయారని కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. జగన్ మా కొద్దు చంద్రబాబు ముద్దు అని ప్రజలు తీర్మానించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని 11సీట్లకే పరిమితం చేశారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఖలీల్ పాల్గొన్నారు.



# సుమలత కుటుంబానికి చేయూత

**బద్వేలు అర్బన్, జూన్ 16 ప్రభాతవార్త :**



గత 5 సంవత్సరాల క్రితం అమ్మవారి శాల వీధిలో నివాసం యుండే మద్దాలి సుమలత అనే మహిళ క్యాన్సర్ వ్యాధి బారిన పడి అనారోగ్యంగా ఉన్న సుమలతకు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడంతో వార్త దిన పత్రిక దృష్టికి తమకు సహాయం చేయాలని ఆశించిన సుమలతకు పట్టణంలోని పలువురి సహాయంతో సుమారు రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. సుమలత ప్రైవేటు ఆసుపత్రిలో ట్రీట్ మెంటు పొంది సాధారణ స్థితికి వచ్చారు. అయితే గత కొంతకాలంగా ఆర్యవైశ్య కుటుంబంలోని పలువురు ఆమె మందులకు ప్రతినెలా రూ.5వేలు విరాళం అందించడంతో ఆమె క్రమం తప్పకుండా మందులు వేసుకోవడంతో ఆరోగ్యం మెరుగ్గా ఉండేది. గత రెండు నెలలుగా ఆమెకు మెడిసిన్‌కు పలువురు సహాయం చేసేందుకు ముందుకురాకపోవడంతో మందులకు స్తోమతలేని సుమలత ఒక్కసారిగా మందులను ఆపేయడంతో క్యాన్సర్ మరోసారి విజృంభించడం వలన రెండు వారాల పాటు కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. మరికొంతకాలం పాటు ఆరోగ్యంగా బ్రతకాలంటే మరికొందరు ముందుకు వచ్చి నెలసరి మందులకు సహాయ సహకారాలు అందించాలని పలువురు కోరారు.

**సుమలత కుటుంబానికి పరామర్శ:** క్యాన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్న సుమలత కుటుంబాన్ని ఆదివారం తుమ్మలపెంట సురేష్ బాబు, సతీమణి జయప్రదాదేవిలు పరామర్శించి నెలసరి మందులకు గాను రూ.5వేలు నగదు అందజేసి వారి కుమారులకు తినుబండారాలు అందచేసి సుమలత కు మనోధైర్యాన్ని ఇచ్చారు. క్యాన్సర్ వ్యాధికి గురైన సుమలత కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని, మనోధైర్యంగా ఉండడం కారణంగా క్యాన్సర్ వ్యాధిని జయించవచ్చన్నారు.

# వైభవంగా శ్రీవారికి ప్రత్యేక పూజలు

**బద్వేలు అర్బన్, జూన్ 16 ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆద్వర్యంలో ఆదివారం స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మలపెంట సురేష్‌బాబు సతీమణి జయప్రదాదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సురేష్‌బాబు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజా సామాగ్రిని అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. అలాగే మదల్లపల్లె వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులతో పాటు పలువురికి ఆలయ ప్రాంగణంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట సాయి శరణ్, రామక్రిష్ణ సృజన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 16, ప్రభాతవార్త:**

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మతల్లికి ఆదివారం ఘనంగా భక్తులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లి వర్షాలు కురిపించాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు, పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి జాతరలో జనం పోటెత్తారు క్యూలైన్లు కిక్కిరిచాయి, జాతర ప్రాంగణమంతా భక్తులతో కిటకిటాలాడింది. చిరువ్యాపారులు, బెల్లపుచెరుకులు, గంగమ్మ జాతరలో ఆనవాయితి గంగమ్మ జాతరలో భక్తులు ఇబ్బందులు పడకుండా చలువపందిళ్లు త్రాగునీరు అన్ని ఏర్పాట్లు ఆలయ ప్రత్యేక అధికారి మారుతి ప్రసాద్ చేశారు వచ్చిన భక్తులకు చేల్లు వంశీయులు అర్చకులు గ్గరాజు యాదవ్ వచ్చిన భక్తులకు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మారుతి ప్రసాద్ యాదవ్ ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ రాలేజీలో మిగిలిన

# ఇంటర్ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 16, ప్రభాతవార్త:**

లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశంలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఏపీ మోడల్ కాలేజీలో ఎంపీసీ, బైపీసీ ఎంఇసి, సిఇసి గ్రూపులు ఉన్నాయని గతంలో ఆన్లైన్ చేసుకున్న వారికి సీట్లు కేటాయించాలని ఆన్లైన్ చేయని వారు కూడా సరాసరి కళాశాలలో దరఖాస్తులు అప్పగించి కళాశాలలో చేరవచ్చు అన్నారు. ఈ విషయాన్ని పదో తరగతి పాస్ అయిన ఈ విషయాన్ని పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

# ఘనంగా సత్యమ్మ తల్లి తిరునాల్ల మహోత్సవం

**చిట్వేలి, జూన్ 16, ప్రభాతవార్త:**



చిట్వేలి గ్రామ పరిధిలోని మేరద వీధి నందు వెలసిన శ్రీ సత్తెమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవాన్ని ఆదివారం కమిటీ పెద్దలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమం శనివారం రోజు మొదలై సోమవారంతో ముగుస్తుందని ఆలయ పెద్దలు తెలిపారు. శనివారం పోతురాజును గ్రామం అంతా ఊరేగించారు. ఆదివారం అమ్మవారికి జంతుబలిని ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం రాత్రికి పాట కచేరి చౌడవరం రంగారెడ్డి కుటుంబ సభ్యులు, సోమవారం మధ్యాహ్నం భారీ అన్నదానాన్ని చౌడవరం రంగారెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నారన్నారు. స్థానిక నాయకులతో పాటు నియోజకవర్గ పరిధిలోని పలు రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు, యువత పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పండ్ల వ్యాపారులకు కౌన్సెలింగ్

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 16, ప్రభాతవార్త:**



మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు అమ్మే వారు కొందరి మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడినట్లు 3వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు వవారిని స్టేషన్‌కు పిలిపించి ఆదివారం 3వ పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకట రమణ కౌన్సెలింగ్ చేశారు. ప్రజలతో మంచిగా గౌరవంగా మెలగాలని సూచించారు. ఎవరైనా ఇంకోసారి ప్రజలతో కానీ, మహిళలతో కానీ ఇబ్బందికరంగా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.